నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# జనగామ

ఆదివారం 22 అక్టోబర్ 2023
SUNDAY, OCTOBER 22, 2023
JANAGAON
పేజీలు : 12
PAGES



## కేసీఆర్ సార్‌తోనే పేదలకు మేలు

బచ్చన్నపేట, అక్టోబర్ 21 : కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వచ్చాక సామాన్యులపై మోయలేని భారాలు వేశారు. వంటగ్యాస్ సిలిండర్ ధర రూ.1260కు పెంచారు. ఎన్నికలొస్తున్నయని రూ.200 తగ్గించినా రూ.వెయ్యి ఇవ్వాల్సివస్తున్నది. దీంతో కట్టెల పొయ్యే దిక్కయింది. బీఆర్ఎస్ సర్కారు మళ్లీ అధికారంలోకి వస్తే రూ. 400కే సిలిండర్ ఇస్తామని సీఎం కేసీఆర్ సార్ ప్రకటించడం సంతోషంగా ఉంది. పేదల కోసం సార్ ఎన్నో మంచి పనులు చేస్తున్నరు. ఈ ఎన్నికల్లో మళ్లీ సీఎంగా కేసీఆర్ సార్ రావాలె. మహిళల మద్దతు బీఆర్ఎస్‌కే. అందుకే మేము కారు గుర్తుకు ఓటేసి గెలిపిస్తం.

–గంగం నిర్మల, కొడవటూరు, బచ్చన్నపేట మండలం

## 27న మానుకోటకు సీఎం కేసీఆర్

- శనిగపురం వద్ద నియోజకవర్గ ప్రజాఆశీర్వాద సభ
- ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి సత్యవతిరాథోడ్, ఎమ్మెల్యే శంకర్‌నాయక్
- పెద్దసంఖ్యలో ప్రజలు తరలిరావాలని పిలుపు
- బీఆర్ఎస్ శ్రేణుల్లో జోష్ నింపనున్న సభ
- ఊపందుకోనున్న ప్రచారం

IV

## ఊరూరా నేడే పూల జాతర

### సద్దులకు ఆడబిడ్డలు సిద్ధం

- పెద్ద బతుకమ్మకు ఏర్పాట్లు పూర్తి
- పూలవనాలు కానున్న పల్లెలు
- ఆడిపాడనున్న మహిళలు
- సందడి చేయనున్న పిల్లలు, పెద్దలు
- మార్కెట్లన్నీ కళకళ



గుమ్మడి, తంగేడు, గునుగు, పట్టుకుచ్చు, కట్ల, రుద్రాక్ష, గోరింట, బంతి, పోకబంతి, చామంతి, తామర ఇలా తీరొక్క పూలతో ఇంటింటా బతుకమ్మను పేర్చి, నేటి 'సద్దుల' పండుగను సంబురంగా జరుపుకొనేందుకు మహిళా లోకం సిద్ధమైంది. తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకల్లో తుది ఘట్టం నేడు అంగరంగవైభవంగా జరుగనుంది. ఊరూరా సద్దుల బతుకమ్మకు ఏర్పాట్లు పూర్తికాగా, ఆడబిడ్డల ఆటపాటలతో వీధులన్నీ హోరెత్తనున్నాయి. పిల్లలు, పెద్దల సందడితో పల్లెలన్నీ పండుగ చేసుకోనున్నాయి. కాగా పూల కొనుగోలుదారులతో మార్కెట్లన్నీ శనివారం కళకళలాడాయి.

*- నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, అక్టోబర్ 21*

- మధ్య పేజీలో

- కేసీఆర్ బీమా.. కొండంత ధీమా
- రైతు బీమా తరహా అమలుకు నిర్ణయం
- ఏ కారణంతో చనిపోయినా రూ.5లక్షలు
- తెల్లరేషన్ కార్డుదారులకు వర్తింపు
- రూ.400కే గ్యాస్ సిలిండర్
- సామాన్యులందరికీ తగ్గనున్న ఆర్థిక భారం
- బీఆర్ఎస్ మ్యానిఫెస్టోపై సర్వత్రా హర్షం




# పేదింటికి బీఆర్ఎస్ భరోసా

**గులాబీ మ్యానిఫెస్టో విప్లవాత్మకం**

ఏకారణం చేతనైనా కుటుంబంలో ఎవరైనా 'దూరమైతే' ఆ ఇంటిని ఆదుకునేందుకు బీఆర్ఎస్ అమలు చేస్తామంటున్న 'కేసీఆర్ బీమా'పై సర్వత్రా హర్షం వ్యక్తమవుతున్నది. తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు ఈ పథకం వర్తింపజేస్తామని పేర్కొనడం పేదల్లో భరోసా నింపుతున్నది. గులాబీ పార్టీ మ్యానిఫెస్టోలో పేర్కొన్న అన్ని అంశాలకూ మద్దతు వెల్లువెత్తుతున్నది. ముఖ్యంగా రూ.400కే గ్యాస్ సిలిండర్ అందితే పేద, మధ్యతరగతి ప్రజలపై ఆర్థిక భారం కొంతైనా తగ్గుతుందనే సంతోషం వ్యక్తమవుతున్నది. బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టో పేదల సంక్షేమమే లక్ష్యంగా ఉందని వివిధ వర్గాల నుంచి అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

*- జనగామ, అక్టోబర్ 21 (నమస్తే తెలంగాణ)*

- 40 ఏళ్ల రాజకీయ అనుభవంతో చెబుతున్న..
- ఎవరు ఏ సర్వేలు చెప్పినా నమ్మొద్దు
- మళ్లీ అధికారం కేసీఆర్‌దే..
- గతానికి మించి పాలకుర్తిలో మెజారిటీ వస్తుంది..
- ఇంత ప్రజారంజక పాలన గతంలో చూడలె..
- కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మళ్లీ కష్టాలే..
- రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

6

## బీఆర్ఎస్ హ్యాట్రిక్ ఖాయం



తొర్రూరులో నిర్వహించిన డ్రైవింగ్ స్కూల్స్ ఓనర్స్ ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

## ఇంటింటికీ సంక్షేమ ఫలాలు

- బీఆర్ఎస్ పాలనలోనే రాష్ట్ర అభివృద్ధి
- ప్రజలు కారు గుర్తుకు ఓటేసి ఆశీర్వదించాలి
- ఎన్నికల ప్రచారంలో జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి

3లో



ఎర్రగొల్లపహాడ్‌లో సారెపై కుండలు తయారు చేస్తూ ప్రచారం చేస్తున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి